



# కరపత్రం

SINCE 2014

శనివారం డిసెంబర్ 14 2024 | సంపుటి :0 | సంచిక : 66 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4



# అల్లు అర్జున్ అరెస్ట్.. సీఎం రేవంత్ రెడ్డి ఏమన్నారంటే..!

## సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు.

ఇంటర్నెట్ డెస్క్: సంధ్య థియేటర్ వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై నమోదైన కేసులో సినీనటుడు అల్లు అర్జున్ అరెస్టైన విషయం తెలిసిందే. ఈ విషయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఏఎన్ఐ వార్తా సంస్థ ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. "ప్రస్తుతానికి తనకు సమాచారం తెలియదని, తెలుసుకున్న తర్వాత మాట్లాడతానని" అన్నారు.

అయితే, చట్టం ముందు అందరూ సమానమేనని, చట్టం తన పని తాను చేసుకుంటుందని, ఈ విషయంలో జోక్యం చేసుకోనని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పినట్లు మీడియాలో అంతకుముందు వార్తలు వచ్చాయి. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది.

మరోవైపు ఈ కేసులో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఆయన్ను చంచల్‌గూడ జైలుకు తరలించారు.



## అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు



- అల్లు అర్జున్‌కు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

హైదరాబాద్: సినీ నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట లభించింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆయన అరెస్టయిన సంగతి తెలిసిందే.

2లో

## ఇకనైనా రైతులకు క్షమాపణ చెప్పి కేసులు రద్దు చెయ్యి..

### సీఎం రేవంత్‌కి కేటీఆర్ డిమాండ్

- లగచర్ల రైతుకు బేడీలు వేసిన ఘటనలో కంది సెంట్రల్ జైలు జైలర్ సంజీవరెడ్డిని సస్పెండ్ చేయడంతో పాటు సూపరింటెండెంట్ సంతోష్ రాయ్‌పై విచారణకు ఆదేశించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.
- చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు.
- నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు.



భూమి ఇయ్యను అన్నందుకు గిరిజన రైతులను జైలు లో పెట్టడం ఓకేనట.. జైలులో వారిని చిత్రహింసలు పెట్టడం ఓకేనట.. వారి కుటుంబసభ్యులను అర్ధరాత్రి ఇండ్ల మీద దాడిచేసి భయపెట్టడం, బెదిరించడం ఓకేనట.. నెల రోజులుగా వారికీ చెయ్యని నేరానికి బెయిల్ కూడా రాకుండా అడ్డుపడటం ఓకేనట.. గుండె జబ్బుతో ఉన్న పేషెంటుకు బేడీలు వేయించటం కూడా ఓకేనట అని కేటీఆర్ విమర్శించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. ఇకనైనా క్షమాపణలు చెప్పి కేసులు రద్దు చేయాలని,

2లో

## మహాకుంభ మేళాలో తొలిసారి ఏఐ, చాట్‌బాట్ సేవలు: మోదీ


ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ మహాకుంభమేళాకు సంబంధించిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు.

2లో



## ప్రజలను అవమానించేలా

### తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు జీవో: ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్: తెలంగాణ తల్లి ఏర్పాటుపై రేవంత్‌రెడ్డి సర్కారు గెజిట్ ఇవ్వడం దారుణమని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారి విగ్రహాలు పెట్టుకుంటామని.. జీవో ఇస్తేనే అవి పెడతామా అని ప్రశ్నించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి విగ్రహాలను భారాస హయాంలో ఏర్పాటు చేశామన్నారు.

"ప్రజలను అవమానించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై జీవో ఇచ్చారు. అధికార పార్టీది తెలంగాణ వాదం కాదు.. కాంగ్రెస్ వాదం. వాళ్లకు పార్టీ ప్రయోజనాలే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ఇందిరా గాంధీ, సోనియా, రాహుల్ కూడా బతుకమ్మ ఆడారు. భారాస హయాంలో దాన్ని రాష్ట్ర పండగగా గుర్తించాం. దీనికి సంబంధించి జీవో కూడా జారీ చేశాం. బతుకమ్మను అవమానించేలా మాట్లాడిన మంత్రులపై ఏం చర్యలు తీసుకుంటారు? జీవో ఇస్తేనే భరతమాత విగ్రహాలు పెట్టుకుంటామా?" అని కవిత ప్రశ్నించారు.

## భారాస మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి ఈడీ నోటీసులు

హైదరాబాద్: భూదాన్ భూముల కుంభకోణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారాసకు చెందిన నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, మరో ముగ్గురికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు ఇచ్చింది. మాజీ ఎమ్మెల్యేతో పాటు వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డి, మరో ఇద్దరికి నోటీసులు జారీ చేసింది. డిసెంబర్ 16న విచారణకు హాజరుకావాలని ఈడీ పేర్కొంది.




## అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ సోదరులనే అరెస్టు చేయాలి.. హరీశ్‌రావు ధ్వజం

- జాతీయ అవార్డు విజేత అల్లు అర్జున్ అరెస్టును అరెస్టును బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు.
- అసలు బెన్‌ఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు అని ప్రశ్నించారు.





సినిమా కోసం వెళ్లి తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని హరీశ్‌రావు అన్నారు. దీనికి అసలు కారకులు, రాష్ట్ర పాలకులే అని తెలిపారు. చర్యలు తీసుకోవాల్సింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనే అని ఆయన స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్‌ను ఎందుకు అరెస్టులు చేయరని ప్రశ్నించారు. రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నా అని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే కారకుడైన రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయరని నిలదీశారు. అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలని అన్నారు.

ఏడాది పాలనలో రైతులను బలిగొన్నందుకు ఎవరిని అరెస్టు చేయాలి? ఫుడ్ పాయిజన్లతో 49 మంది విద్యార్థులు చనిపోయారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి? ఫార్మా సిటీ పేరుతో లగచర్ల గిరిజన బతుకులను ఛిద్రం చేశారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలని డిమాండ్ చేశారు. చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదని వ్యాఖ్యానించారు.

## అల్లు అర్జున్ అరెస్ట్.. నాని స్పందన ఇదే

- అల్లు అర్జున్ అరెస్ట్‌పై నటుడు నాని స్పందించారు. ఇది మనందరి తప్పు అని పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.



"సినిమా వాళ్లకు సంబంధించిన ఏ విషయంలోనైనా ప్రభుత్వ అధికారులు, మీడియా చూపించే ఉత్సాహం సాధారణ పౌరులపై కూడా ఉండాలని కోరుకుంటున్నా. మనం మంచి సమాజంలో జీవించాలి. అదొక దురదృష్టకర, హృదయ విదారక ఘటన. దీని నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాలి.

2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం డిసెంబర్ 14 2024

# సంపాదకీయం

## తెగలూ పగలూ తెగని మణిపూర్ సమస్య!

ఏదో ఒక తత్వంలేని రాజకీయమే లేదు. అది సంకుచితమైతే చాలా ఇబ్బంది. ఇక అది మతం, తెగ చుట్టూ తిరిగేదైతే మరింత ఇబ్బంది. ఆ ఇబ్బంది తెచ్చే అనర్థం ఇంతనీ చెప్పలేం. మణిపూర్ హింసాకాండను ఈ కోణం నుంచి చూస్తేనే అర్థం చేసుకోగలం. మతం, ప్రాంతం, తెగ పునాదిగా రాజకీయాలను నడపటం నిప్పుతో చెలగాటమనటానికి దశాబ్దాలుగా రగులుతున్న అక్కడి వైషమ్యాలే నిదర్శనం.

మతం, ప్రాంతం, తెగ, భాషలనేవి ప్రజల అస్తిత్వాలే. కాదనలేం. ఇవి కొనసాగాలని కోరుకోటాన్ని తప్పుపట్టలేం! అస్తిత్వాల రక్షణ పోరాటాల్లో సందర్భాన్ని బట్టి ఏదో ఒక పక్షం వైపున న్యాయమూ ఉండొచ్చు. దాన్నీ కాదనలేం. ఆ సహేతుకతనూ విస్మరించలేం. కానీ విశాల ఆధునిక దృక్పథాన్ని విస్మరించి అస్తిత్వాలనే పట్టుకుని వేలాడితే రాజకీయాలూ సంకుచితమవుతాయి. అస్తిత్వ అనుకూల వాదనల్లో ద్వేషంపాళ్లు పెరగటమూ అందుకే జరుగుతోంది. ప్రజాస్వామిక ప్రవర్తన పడిపోవటమూ కనిపిస్తోంది.

మణిపూర్‌లో మూడు ప్రధాన జన సమూహాలైన మెయిటీలు, కుకీలు, నాగాలు సంకుచిత అస్తిత్వ రాజకీయాలపై ఆధారపడి సంఘర్షించినప్పుడల్లా హింస పెట్రేగింది. ఏదో ఒక సమూహానికి అపరిమిత అధికారం తోడైతే పరిస్థితి మరింత విషమిస్తుంది. మెయిటీలు మణిపూర్‌లో అధిక సంఖ్యాకులు. జనాభాలో 53 శాతం వారే. వారు అనుసరించేది వైష్ణవ హిందూమతం. సారవంతమైన మైదాన భూములపై వారిదే ఆధిపత్యం. వ్యాపారాలు, పరిశ్రమలు, సేవలు, ఉద్యోగాలు, భవన నిర్మాణం, ప్రసారసాధనాలు... ఇవీ అవీ అని కాదు... ఆధునిక ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని రంగాల్లోనూ మెయిటీలదే పైచేయి. రాజకీయాల్లో వారికి తిరుగులేదు. రాజకీయ పదవుల్లో కుకీలు, నాగాలు వారి దరిదాపులకు రాలేరు. దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఒకే కులం వారు ఉండి.. ఆర్థికరంగంపై ఆధిపత్యాన్ని నెలకొల్పుకుని, మతపరంగా సంఘటిత శక్తిగా వ్యవహరిస్తూ, నిరంతరం సాంస్కృతికంగా తమని తాము ఉన్నతులుగా భావించుకుంటూ, రాజకీయ బలం చేజారకుండా పావులు కదుపుతుంటే ఎటువంటి పరిస్థితి తలెత్తుతుంది! దాన్ని మనం కలలో కూడా ఊహించలేం! కులవ్యవస్థను ఎంతగా తిట్టుకున్నా ఏ రాష్ట్రంలోనూ, ఏ ప్రాంతంలోనూ ఒక కులానికి 50 శాతం సంఖ్యా బలాన్ని అది కల్పించలేదు. 20శాతం ఓట్లున్న కులాలు ఒకటి రెండుంటేనే గొప్ప! ఒకవేళ ఉన్నా వాటి బలం ఒకచోట గాక అక్కడక్కడా చెల్లాచెదురై ఉంటుంది. ఏ కులానికి సంఖ్యాపరమైన ఆధిపత్యాన్ని ఇవ్వని ఈ వ్యవస్థే మన ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా కొందరు పాశ్చాత్య మేధావులు భావించారు. ఏ రకంగా చూసినా ఒక కులానికి 20 శాతం ఆధిపత్యం ఎక్కడా ఉన్నట్లు కనిపించదు. కానీ కుకీలు, నాగాలు మాత్రం మణిపూర్‌లో 50 శాతం పైగా ఆధిపత్యాన్ని చూస్తున్నామని భావిస్తున్నారు. అంతటి ఆధిపత్యం ఉన్న వాళ్లు వినయం ప్రదర్శిస్తూ వివేక దృష్టితో అభివృద్ధి ఫలాలు సమాజంలో ఇతర వర్గాలకు కొంతైనా చేరే ఏర్పాట్లను చేస్తే పరిస్థితి వేరేలా ఉంటుంది. మణిపూర్‌లో అది జరుగుతోందని చెప్పలేం. బలమైన వర్గాలు ఆధిపత్య ప్రదర్శనలు చేసినా చేయకపోయినా... మితిమీరిన అసమానతలు వైషమ్య భావనలను పెంచుతాయి. చట్టబద్ధ పద్ధతుల్లోనే పైకి వచ్చామన్న భావన పైవర్గాలకు ఉండొచ్చు. పోటీ ప్రపంచంలో ప్రతిభతో నెగ్గామనే సిద్ధాంత ఊతమూ ఉండొచ్చు. అసమానతలు ఎంత పురాతనమైనవో వాటిని ప్రశ్నించే చరిత్రా అంతే పురాతనమైంది. తెగల అస్తిత్వంతో మమేకమయ్యే భావన బలంగా ఉన్నచోట తేలికగా సంఘటితమయ్యే అనుకూలతా ఉంటుంది. అట్లా ఉన్నచోట సంపదలో సముచిత వాటాలను ఆయుధబలంతో పొందాలన్న ప్రయత్నాలూ ఎక్కువగా ఉంటాయి. మణిపూర్‌లో నిరంతరం కాకపోయినా చాలా సందర్భాల్లో జరుగుతున్న చరిత్ర అదే! మణిపూర్ మారణహోమాలను తరచి చూస్తే కనిపించేది ఈ దృశ్యమే. మెయిటీలు అక్కడి జనాభాలో 53 శాతం ఉన్నా వారు ప్రధానంగా ఉండేది ఇంఫాల్ (6 జిల్లాలు) లోయలోనే. దీని విస్తీర్ణం 10 శాతం మాత్రమే. మిగతా 90 శాతం (10 జిల్లాలు) కొండ ప్రాంతాలే. కుకీలు(16శాతం), నాగాల (20 శాతం) నివాసం అక్కడే. ముస్లింలు 8.4 ఉంటారు. కుకీలు, నాగాలు ప్రధాన తెగలైనా వీటిల్లో చేరే అన్ని తెగలను లెక్కిస్తే మొత్తం 33కు పైనే ఉంటాయి. ఇక పోరాట మార్గం పట్టిన మిలిటెంట్ గ్రూపులు 30కు పైగా ఉన్నాయి. అంటే సగటున ఒక లక్షకు ఒక మిలిటెంట్ గ్రూప్ ఉన్నట్లు! మొత్తం జనాభానే 32 లక్షలకు కాస్త అటుఇటుగా ఉంటుంది.

## ‘ఇది సంవిధాన్.. సంఘ్ బుక్ కాదు’: లోక్‌సభలో ప్రియాంక గాంధీ తొలి ప్రసంగం



దిల్లీ: భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. ఇందులో విపక్షాల తరపున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఎంపీగా ఇటీవలే పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆమె.. లోక్‌సభలో ప్రసంగం చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార భాజపా , ఆరెస్సెస్‌పై విమర్శలు చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ (ఆరెఎస్సెస్‌ను ఉద్దేశిస్తూ) బుక్ కాదని దుయ్యబట్టారు.

### అన్నిటికీ నెహ్రూనే కారణమా?

“భాజపా ఎల్లప్పుడూ గతం గురించే మాట్లాడుతుంది. కానీ, దేశ ప్రగతి కోసం ఇప్పుడేం చేస్తున్నారో వారు మాట్లాడాలి. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా? నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగించగలరేమో.. కానీ, స్వతంత్ర్య పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరు” అని ప్రియాంక కౌంటర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను ఆమె ప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు.

రాజ్యాంగ రూపకల్పన.. వారి పాత్రను విస్మరించారు: రాజ్‌నాథ్ సింగ్

### అదానీ అంశంపైనా..

ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. “ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే ఇస్తున్నారు” అని మండిపడ్డారు. ప్రజల తరఫున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి విపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

### రాజ్యాంగాన్ని మార్చేవారేమో..

“ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్ర్య పోరాటం ప్రత్యేకమైనది. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడాం. మన స్వాతంత్ర్య ఉద్యమం ప్రజాస్వామ్య గళం. దాన్నుంచి ఉద్భవించినదే రాజ్యాంగం. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు.. అంబేడ్కర్, మౌలానా ఆజాద్, రాజగోపాలచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్ల పాటు తమ జీవితాలను అంకితం చేసి దీన్ని రూపొందించారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించింది. ఇది దేశ ప్రజలను కాపాడే ‘సురక్షా కవచం’లా ఉంది. అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని బలహీనపర్చింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించింది. అది జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గింది. ఇది సంవిధాన్.. సంఘ్ రూల్ బుక్ కాదు” అని కాంగ్రెస్ ఎంపీ దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా

## ఎర్రకోటను తమకు అప్పగించాలని మొఘల్ వారసుల పిటిషన్..!



దిల్లీ: ఎర్రకోట ను భారత ప్రభుత్వం తమకు అప్పగించాలని మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను దిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఎర్ర కోటను తమ పూర్వీకులు నిర్మించారని.. దానిని తమకు ఇచ్చేయాలని మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-II ముని మనవడి భార్య సుల్తానా బేగం దిల్లీ హైకోర్టులో 2021లో పిటిషన్ వేశారు. గతంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తమ పూర్వీకుల నుంచి అక్రమంగా తీసుకున్న ఎర్రకోటను తమకు అప్పగించాలని అందులో పేర్కొన్నారు. కాగా ఈ విషయమై రెండున్నరేళ్ల అనంతరం మళ్లీ కోర్టుకు వెళ్లారు.

మొదటి స్వాతంత్ర్య యుద్ధం తర్వాత మొఘలుల ఆస్తులు, కట్టడాలను(ఎర్రకోట) బ్రిటిష్ వారు ఆక్రమించుకున్నారని.. దాంతో దేశం విడిచి వెళ్లిపోయిన అప్పటి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-%××% 1862 నవంబరు 11న మృతి చెందారని ఆమె పేర్కొన్నారు. వారు నిర్మించిన ఎర్రకోటను భారత ప్రభుత్వం ఆక్రమించుకుందన్నారు. తమ ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరారు. ప్రభుత్వం అప్పగించడానికి సిద్ధంగా లేకపోతే.. తమకు తగిన పరిహారం ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు.

కాగా దానిపై విచారణ జరిపిన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ఆమె చేసిన అప్పీల్‌ను తోసిపుచ్చింది. బ్రిటిష వారు స్వాధీనం చేసుకున్న 150 ఏళ్ల తర్వాత కోర్టును ఆశ్రయించడాన్ని బెంచ్ తప్పుబట్టింది. అప్పీల్ చేసుకోవడంలో జరిగిన విపరీత జాప్యం కారణంగా ఆమె పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది. 2021లో దీనిపై అప్పీల్ దాఖలు చేశానని.. తన కుమార్తె మరణం వల్ల తాను తీవ్రంగా కుంగిపోవడంతో మళ్లీ కోర్టును ఆశ్రయించలేకపోయానని సుల్తానా బేగం న్యాయస్థానానికి తెలియజేశారు.

## ప్రధాని లేకుండా రాజ్యాంగంపై చర్చలా?: అఖిలేశ్ యాదవ్



దిల్లీ: ‘సభలో ప్రధాని మోదీ లేకుండా రాజ్యాంగంపై చర్చలా?’ అని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఎంపీ అఖిలేశ్ యాదవ్ దుయ్యబట్టారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకుని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే హయాంలో వేలాది మంది సామాన్యులు దేశం విడిచి వెళ్లిపోయారని అన్నారు. చాలా మంది భారత పౌరసత్వాన్ని వదులుకున్నారని చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం నియంత పాలన సాగిస్తోందని, ఉత్తర్‌ప్రదేశ్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓటు వేయకుండా అడ్డంకులు సృష్టించిందని విమర్శించారు. ‘మహిళలు పోలింగ్ కేంద్రానికి వెళ్లకుండా పోలీసులు గన్‌లతో బెదిరించి అడ్డుకున్నారు. అయినప్పటికీ ప్రాణాలకు తెగించి వారంతా పోలింగ్‌లో పాల్గొన్నారు’ అని సభకు వివరించారు.

దేశ సరిహద్దుల్లో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, పొరుగున ఉన్న చైనా సరిహద్దు ఉల్లంఘనలకు పాల్పడుతున్నా తగిన చర్యలు తీసుకోవడంలో కేంద్రం తాత్సారం చేస్తోందని విమర్శించారు. మరోవైపు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి తలసరి ఆదాయంపై ప్రభుత్వం కచ్చితమైన గణాంకాలతో ప్రకటన విడుదల చేయాలని అఖిలేశ్ డిమాండ్ చేశారు. దేశంలో పౌరులంతా సమానమేనని, కానీ, ఇప్పుడు మైనార్టీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపడతామన్నారు. దీనివల్ల కులాల మధ్య వ్యత్యాసం తగ్గుతుందని వివరించారు.

## ఒక్క ఫోన్ కాల్‌తో యుద్ధాన్ని ఆపగలిగే ప్రధాని.. బంగ్లా అల్లర్లను ఆపలేరా? ఉద్ధవ్ ఠాక్రే



ముంబయి: బంగ్లాదేశ్‌లోని హిందువుల రక్షణకు భారత్ తీసుకుంటున్న చర్యల గురించి ప్రధాని పార్లమెంటుకు తెలియజేయాలని శివసేన (యూబీటీ) అధ్యక్షుడు, మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే కోరారు. ముంబయిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భాజపా పాటించే హిందుత్వం కేవలం ఓట్ల కోసం మాత్రమేనని మండిపడ్డారు. “బంగ్లాదేశ్ లో హిందువులు అణచివేతకు గురవుతున్నారు. ఇస్కాన్ కార్యాలయాలను తగలబెట్టారు. అయినా ప్రధాని మోదీ మౌనంగానే ఉన్నారు. ఒక్క ఫోన్ కాల్‌తో రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగే శక్తి ఉన్న ప్రధాని.. బంగ్లాదేశ్‌లో హింసను మాత్రం ఆపలేరా?” అని ఉద్ధవ్ ఠాక్రే ప్రశ్నించారు. బంగ్లాలో జరుగుతున్న ఘటనలకు వ్యతిరేకంగా నిలబడాలని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులందరి తరఫున మోదీని అభ్యర్థిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

ఐక్యత గురించి మన దేశంలో ప్రసంగాలు చేయడంతో ఉపయోగం లేదని.. భారతీయులను హింసకు గురి చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ ప్రపంచ దేశాలను చుట్టివచ్చే కార్యక్రమాలలో బిజీగా ఉండడం వల్ల ఆయనకు ఎంపీలను కలిసే సమయం కూడా ఉండట్లేదని ఎద్దేవా చేశారు. మోదీ తరచుగా విదేశీ పర్యటనలకు వెళ్తుండడం వల్ల ఆయనకు మణిపుర్ అల్లర్లు, బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింస గురించి తెలిసి ఉండకపోవచ్చని అన్నారు. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో సురక్షితంగా ఉన్నారని.. మరి ఆ దేశంలో కష్టాలు పడుతున్న హిందువుల సంగతి ఏంటి? అని ప్రధానిని ప్రశ్నించారు.

## అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ ఏ11గా పేర్కొన్న పోలీసులు.. మధ్యాహ్నం 1.30కి అరెస్టు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. క్వాష్ పిటిషన్‌పై విచారణ అత్యవసరం కాదని.. సోమవారం వినాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కోర్టును కోరారు. అల్లు అర్జున్ అరెస్టయినందున బెయిల్ కోసం అవసరమైతే మరో పిటిషన్ వేసుకోవాలన్నారు. క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.“అల్లు అర్జున్ తన ప్రతి సినిమా విడుదల రోజున థియేటర్‌కు వెళ్తారు. థియేటర్ యాజమాన్యం, నిర్మాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. అల్లు అర్జున్ రాత్రి 9.40కి సంధ్య థియేటర్‌కు వెళ్లి మొదటి అంతస్తులో కూర్చున్నారు. తొక్కిసలాటలో మరణించిన మహిళ కింద అంతస్తులో ఉన్నారు” అని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు.

మధ్యాహ్నం అడగ్గానే లంచ్ మోషన్‌కు అనుమతివ్వడం తప్పుడు సంకేతం ఇస్తుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కోర్టుకు తెలిపారు. క్వాష్ పిటిషన్‌లో మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చా? లేదా? అనే అంశంపై వాదించాలని ఈ సందర్భంగా హైకోర్టు పీపీకి సూచించింది. థియేటర్‌కు వెళ్లొద్దని అల్లు అర్జున్‌కు పోలీసులు ముందుగానే సమాచారం ఇచ్చారని పీపీ కోర్టుకు తెలిపారు. భారీగా జనం ఉంటారని తెలిసినప్పటికీ అల్లు అర్జున్ వెళ్లారని వివరించారు. మధ్యంతర బెయిల్ ఇవ్వాలని క్వాష్ పిటిషన్‌లో ఎక్కడా కోరలేదని పీపీ వాదనలు వినిపించారు. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ అవసరం లేదని, సోమవారం విచారించాలని కోరారు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రత ఇవ్వలేదని అల్లు అర్జున్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీసులు కూడా భద్రత కన్నా అల్లు అర్జున్‌ను చూసేందుకే ఎక్కువ ఉత్సాహం చూపారని తెలిపారు. అల్లు అర్జున్ భద్రత సిబ్బంది తోయడంతోనే తొక్కిసలాట జరిగినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుదారుడి భార్య మరణించింది. కుమారుడు వెంటిలేటర్‌పై ఉన్నాడని పీపీ కోర్టుకు వివరించారు. అందుకే అల్లు అర్జున్‌కు ఎలాంటి ఊరట ఇవ్వొద్దని పీపీ తన వాదనలు వినిపించారు.

ఈ సందర్భంగా అల్లు అర్జున్ తరఫు న్యాయవాది అర్ణబ్ గోస్వామి, మహారాష్ట్ర ప్రభుత్వం కేసులో బాంబే కోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించడంతో వాటి ఆధారంగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జైలు సూపరింటెండెంట్‌కు సొంత పూచీకత్తు సమర్పించాలని అల్లు అర్జున్‌ను ఆదేశించింది. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టును సంప్రదించాలని సూచించింది.

## ఇకనైనా రైతులకు క్షమాపణ చెప్పి కేసులు రద్దు చెయ్యి..

మొదటిపేజీ తరువాయి

రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

లగచర్ల ఘటనలో రిమాండ్ అయిన హీర్యానాయక్‌కు కంది జైలులోనే బుధవారం మధ్యాహ్నం స్వల్పంగా గుండెనొప్పి వచ్చింది. దీంతో జైలు వైద్యులు పరీక్షలు చేశారు. అక్కడే ఈసీజీ తీసి చికిత్స కోసం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ వైద్యశాలకు తరలించారు. సంగారెడ్డి దవాఖానలో ఈసీజీ ఇతర పరీక్షలు చేసిన వైద్యులు మందులు రాసి పంపించారు. బుధవారం రాత్రి మరోమారు హీర్యానాయక్‌కు గుండెనొప్పి రావటంతో తిరిగి సంగారెడ్డి దవాఖానకే తీసుకురాగా వైద్యులు చికిత్స చేసి పంపించారు. గురువారం ఉదయం హీర్యానాయక్ గుండెనొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు.

జైలు సిబ్బంది అతడిని అంబులెన్స్‌లో కాకుండా జైలు వాహనంలోనే చేతికి బేడీలు వేసి సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకొచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ నేతృత్వంలో వైద్యులు అశోక్, మజీద్‌ఖాన్ ఈసీజీ, 2డీ ఈకో పరీక్షలు చేయగా ఆసమయంలోనూ రైతుకు బేడీలు తీయలేదు. పరీక్షలు ముగిసిన తర్వాత మెరుగైన చికిత్స కోసం పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించాలని సూపరింటెండెంట్, వైద్యులు నిర్ణయం తీసుకున్నారు. హీర్యానాయక్ చాలారోజులుగా ఛాతి నొప్పితో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. 2డీ ఈకో పరీక్ష చేయగా గుండె బలహీనంగా ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. సంగారెడ్డిలో కాథల్యాబ్ లేనందున నిమ్స్‌కు రిఫర్ చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. అండర్ ట్రయల్‌లో ఉన్న ఖైదీలకు సంకెళ్లు వేయవద్దని గతంలో కోర్టులు చెప్పినా అవేమీ పట్టించుకోకుండా కంది సెంట్రల్ జైలు పోలీసులు హీర్యానాయక్‌కు సంకెళ్లు వేసి దవాఖానకు తరలించటం తీవ్ర విమర్శలకు దారితీసింది. జైలు అధికారుల తీరును గిరిజన, రైతు సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

## మహాకుంభ మేళాలో తొలిసారి ఏఐ, చాట్‌బాట్ సేవలు: మోదీ

మొదటిపేజీ తరువాయి

అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనమైన మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో వచ్చే ఏడాది జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ మహాకుంభమేళాకు సంబంధించి పలు ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ ఉత్సవాల్లో తొలిసారి ఏఐ, చాట్‌బాట్ సేవలు వినియోగించుకోబోతున్నామని పేర్కొన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రోబోటిక్ ఫైర్ టెండర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశప్రజలంతా తరలి రావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు నిర్వహించనున్న మహా కుంభమేళాకు ఏర్పాట్లు చేస్తున్న కార్మికులను, అధికారులను ప్రధాని అభినందించారు. “ఈ ప్రయాగ్‌రాజ్ భూమిపై కొత్త చరిత్ర సృష్టించబోతోంది. మహా కుంభమేళాతో దేశం సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితికి చేరుకుంటుంది. ఈ వేడుకను ప్రపంచ దేశాలు చర్చించుకునే మహా యజ్ఞంగా నిర్వహిస్తాం. భారత్ అంటేనే పవిత్ర స్థలాలకు పుట్టినిల్లు” అని ప్రధాని పేర్కొన్నారు.

అత్యవసర సమయాల్లో సిబ్బంది చేరుకోలేని ప్రాంతాలకు వెళ్లేందుకు మూడు రోబోటిక్ ఫైర్ టెండర్లను ఉపయోగిస్తారని.. ఈ రోబోలు మెట్లు ఎక్కడంతో పాటు మంటలను సైతం అదుపు చేస్తాయని అధికారులు పేర్కొన్నారు. దీంతోపాటు 35 మీటర్ల ఎత్తు నుంచి నీటిని స్ప్రే చేసే ఆర్టిక్యులేటింగ్ వాటర్ టవర్‌లు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అగ్నిమాపక సేవల కోసం గత కుంభమేళాకు రూ.6 కోట్లు కేటాయించగా.. ప్రస్తుతం దాన్ని రూ.67 కోట్లకు పెంచినట్లు తెలిపారు.

## అల్లు అర్జున్ అరెస్ట్.. నాని స్పందన ఇదే


మొదటిపేజీ తరువాయి

ఇకపై మరిన్ని జాగ్రత్తలు పాటించి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలి. ఇక్కడ మనందరి తప్పు ఉంది. ఒక వ్యక్తిని నిందించడం కరెక్ట్ కాదు” అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. సినీ దర్శకుడు అజయ్ భూపతి సైతం అల్లు అర్జున్ అరెస్ట్‌ను ఖండించారు. ఇది ఏమాత్రం కరెక్ట్ కాదని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ‘పుష్ప 2 ది రూల్’ ప్రీమియర్ షోలో భాగంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో భాగంగా అల్లు అర్జున్‌ను ఈరోజు మధ్యాహ్నం పోలీసులు అరెస్ట్ చేశారు. సోషల్‌మీడియా వేదికగా నెటిజన్లు దీనిని ఖండిస్తున్నారు. WeStandWithAlluArjun అనే హ్యాష్‌ట్యాగ్ జతచేస్తూ తమ సపోర్ట్ తెలియజేస్తున్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం డిసెంబర్ 14 2024

## భక్తాంజనేయస్వామి దేవాలయములో దత్త జయంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 13**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో తేది 14-12-2024 శనివారం రోజున ఉదయం 9-00 గంటలకు శ్రీ దత్త జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు శేషం వరప్రసాద్ చే నిర్వహించబడును. ఈ ఉత్సవాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన గానుగాపూర్ నుండి తీసుకువచ్చిన దత్త పాదుకలను ఆలయంలో ఊరేగించి దత్తాత్రేయ స్వామి జయంతి ఆలయ ఆవరణలోని మేడి వృక్షం వద్ద వేడుకలను నిర్వహించబడును. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీగణపతి, శ్రీసుబ్రహ్మణ్యస్వామి సహిత శ్రీభక్తాంజనేయస్వామి మరియు శ్రీదత్తాత్రేయస్వామి కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించగలరని కోరుచున్నాము ఆలయ చైర్మన్ బోద్దుల రవీందర్ అరుణ కమిటి సభ్యులు

## తల్లి బిడ్డ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం...

- అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం....
- వైద్యాధికారి శ్రావణ్ కుమార్...

**కరపత్రం శంకరపట్నం డిసెంబర్ 13**





తల్లి బిడ్డ ఆరోగ్యమే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల లక్ష్యమని, మండల వైద్య అధికారి కొట్టే శ్రావణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని, మెట్ పల్లి గ్రామంలో మహిళ , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కేంద్రంలో కలెక్టర్ ఉత్తర్వుల మేరకు శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శంకరపట్నం మండలం వైద్య అధికారి గొట్టే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి తోపాటు, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మహిళల, చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ రాష్ట్ర, ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునే ఆర్థికంగా ఎదగాలన్నారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారుల ఎదుగుదల కోసం అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, అంగన్వాడీల ద్వారా గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రభుత్వాసుపత్రులలో ప్రభుత్వము కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు సకల సదుపాయాలను సమకూర్చిందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని కోరారు. టీబి ,బీపీ ఇతర రోగాలపై తీసుకోవలసిన వైద్యంపై జాగ్రత్తలపై అవగాహన కల్పించి చిన్నారులకు యూనిఫామ్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ ఎం అనిల్ కుమార్ ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ మనోచిత్ర, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, అంగన్వాడీ టీచర్లు విశాలాక్షి, లీల, దేవీ, విజయా, సునీత ,ఆశాలు గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు ,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్య...

- గ్రామస్తుల సహకారం ఉండాలి....
- ఎంఈఓ లక్ష్మీనారాయణ...

**కరపత్రం శంకరపట్నం డిసెంబర్ 13**



రాష్ట్రంలో ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ విద్య, వసతులు కల్పిస్తుందని, తల్లిదండ్రులు గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని శంకరపట్నం మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ కోరారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా ,మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, మొలంగూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో20 25 నూతన సంవత్సరం క్యాలెండర్ ముద్రించిన క్యాలెండర్ ను ఎంఈఓ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథి హాజరై ఆవిష్కృపైవేటు. ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మీనారాయణ మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వము గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి విద్యార్థికి ప్రభుత్వ పాఠశాలలో సకల వసతులను కల్పిస్తూ కార్పొరేట్ విద్యాభ్యాసాలు చేయించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ విద్యాసంస్థల మాదిరి విద్యా వసతులతో పాటు ఇతర సదుపాయాలను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వము ముందుకు సాగుతుందని, గ్రామాల్లోని ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసానికి చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామంలోని యువత, గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా నూతన సంవత్సర క్యాలెండర్ను ముద్రించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మీనారాయణ ను పూర్వ విద్యార్థి , బిసి ఆజాది జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు దేవునూరి భాస్కర్, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కదిరే కొమురయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు మోరె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ మతోన్మాదంపై ప్రజా తిరుగుబాటు

**శివప్రసాద్,మేనేజింగ్ ఎడిటర్**




ఉత్తర్ ప్రదేశ్ లో వక్ఫ్ బోర్డ్ కబ్జా ఆటలాడుతున్నది. పవిత్ర వారణాసి కి దగ్గర్లోని బోజుబిర్ రోడ్డులో గల నారాయణ్ పూర్ లో 1909 సం.లో ఉదయ్ ప్రతాప్ కాలేజ్ ప్రారంభించబడింది.రాజర్షి ఉదయ్ ప్రతాప్ సింగ్ జుదేవ్ 1909 సం.లో హై స్కూల్ ప్రారంభించాడు.తదనంతరం 100 ఎకరాల స్థలం ఇచ్చి విద్యను విద్యా సంస్థలను ప్రోత్సహించాడు.ఇప్పుడు మాధ్యమిక,డిగ్రీ,పోస్ట్ డిగ్రీ తో పాటు పి. హెచ్ డి కలుపుకొని మొత్తం 30 డిపార్ట్ మెంట్లతో 17 వేలమంది విద్యార్థులతో ఉదయ్ ప్రతాప్ కాలేజ్ నడుస్తున్నది.అయితే ఇప్పుడు కొత్తగా ఈ కాలేజ్ లో ముస్లింలు ప్రార్థన పేరిట మసీదు నిర్మాణం ప్రారంభించారు.2018 లో మెల్లగా మసీదు ప్రారంభించగానే అదే సం.ఈ మొత్తం కాలేజ్ స్థలం 100 ఎకరాల వక్ఫ్ స్థలం అంటూ సెంట్రల్ సున్నీ వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు వక్ఫ్ ఆక్ట్ సెక్షన్ 36(7) పేర్కొంటూ నోటీస్ జారీ చేశాడు.ఈ కుట్ర ప్రారంభమైన తర్వాత 2021 సం. నుండి మెల్లగా బయటి ముస్లింలు కూడా కాలేజ్ లోపల అక్రమ మసీదు లో నమాజ్ లు ప్రారంభించారు.చివరికి 2022 లో ముస్లింల దౌర్జన్యం ప్రారంభమయ్యింది.ఇది విద్యార్థులకు ప్రజలకు ఆగ్రహాన్ని తెప్పించింది. గత నెల నవంబర్ 23 తేదీన పెద్ద సంఖ్యలో ముస్లింలు బయట నుండి కాలేజ్ క్యాంపస్ లోనికి ప్రవేశించి నమాజ్ ప్రారంభించారు.దీనితో ఆగ్రహానికి గురైన విద్యార్థులు ప్రతిఘటించారు. అక్కడికక్కడే వేలాది విద్యార్థులు ప్రజలు కాలేజ్ గేటు ముందు,మసీదు ముందు హనుమాన్ చాలీసా పటించడం మొదలుపెట్టారు.పెద్ద పెద్ద ధ్వనులు చేస్తూ జై శ్రీరామ్ అంటూ బిగ్గరగా నినాదాలు చేసారు.ఈ పరిణామం ఉప్పెనగా మారి కాశీ చుట్టుపక్కల హిందువుల ఉద్యమాలు ప్రారంభమయ్యాయి.ఈ పరిణామాల నేపథ్యంలో ఉత్తర్ ప్రదేశ్ సిఎం శ్రీ యోగి ఆధిత్యనాథ్ ప్రభుత్వం వక్ఫ్ నుండి వివరణ కోరింది.మా దగ్గర ఎలాంటి ఆధారాలు లేవు,ఇది వక్ఫ్ ప్రాపర్టీ కాదు, పొరపాటున గత నోటీస్ జారీ అయ్యిందని ఒప్పుకుంటూ వక్ఫ్ నోటీస్ ను వెనక్కి తీసుకుంటున్నామని, ఉత్తర్ ప్రదేశ్ సున్ని సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ కార్య నిర్వాహక అధికారి అబ్దుల్ మొబీన్ ఖాన్ డిసెంబర్ 3వ తేదీ 2024 రోజున రెఫరెన్స్ నంబర్ 2327/T.N-106, వారణాసి 2024 .. ద్వారా ఉపసంహరణ నోటీస్ జారీ చేసారు.ఈ ప్రజా విప్లవంతో తోక ముడిచిన వక్ఫ్ బోర్డు అది తమ స్థలం కాదని ప్రకటించినప్పుడు, కాలేజ్ క్యాంపస్ లో కట్టిన మసీదు తొలగించాలని ప్రజలు పట్టుబడుతున్నారు.మసీదు స్థలం వక్ఫ్ బోర్డుకు చెందకపోతే నిర్మాణాన్ని తొలగించాలని క్యాంపస్ విద్యార్థి నాయకుడు వివేకానంద్ సింగ్ అన్నారు.ఇప్పుడు వారణాసి లో ఉన్న అన్ని మసీదు లపై ఉన్న మైకులు తొలగించాలని ప్రజా విప్లవం రగులుతున్నది.ముస్లింల దౌర్జన్యం పై ప్రజా తిరుగుబాటుతో పోలీసులు కాలేజ్ తో పాటు పట్టణమంతా బందోబస్తు పెంచారు.కంటోన్మెంట్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ విదుష్ సక్సేనా మీడియాతో మాట్లాడుతూ, కాలేజ్ గేట్ వద్ద తగినంత పోలీసు బలగాలను మోహరించామని, విద్యార్థులు అభిప్రాయాలను గౌరవిస్తామని, కాని శాంతి భద్రతల రక్షణకు సహకరించాలని కోరారు.1909 లో కాలేజ్ ప్రారంభమైతే 1995 లో రెక్కలు తొడుక్కున్న వక్ఫ్ కాలేజ్ ట్రస్ట్ భూమిపై ఏ విధంగా కబ్జాకు ప్రయత్నిస్తున్నదో జనం గమనిస్తున్నారు.ముస్లిం మతోన్మాదాన్ని అడ్డుకునే వారిని హిందూ మతోన్మాదులు అనే వారిని తరిమి తరిమి కొడతామని వారణాసి హిందూ నాయకుడు కరణ్ సింగ్ అన్నారు.

– లక్నో గ్రౌండ్ జీరో పత్రిక సంపాదకుడు సంజయ్ సింగ్ సౌజన్యంతో

# చిగురించిన బన్నీ ఆశల "పుష్ప"ం

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**






సినీ నటుడు అల్లు అర్జున్‌ను హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు.అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరచగా తొలుత 14 రోజుల రిమాండ్ విధించారు.అయితే, హైకోర్టులో అల్లు అర్జున్ వేసిన క్వాష్ పిటిషన్ విచారణ అనంతరం న్యాయస్థానం ఆయనకు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.అల్లు అర్జున్‌పై ప్రధానంగా రెండు సెక్షన్ల కింద కేసులు పెట్టారు చిక్కడపల్లి పోలీసులు.రేవతి భర్త భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంశ్ యాదవ్ చెప్పారు.బీఎన్ఎస్ యాక్ట్ 105, 118(1) రెడ్ విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు డీసీపీ తెలిపారు.118(1) రెడ్ విత్ 3(5) సెక్షన్ ఏం చెబుతుంది ఈ సెక్షన్ ప్రకారం ఒకరు ఎదుటి వ్యక్తిని తనంతట తానుగా వెళ్లి గాయపరచడం లేదా తీవ్రంగా గాయపరచడం గురించి చెబుతుంది.ఆయుధంతో ఎదుటి వ్యక్తిని గాయపరిచినప్పుడు ఈ సెక్షన్ వర్తిస్తుంది.ఇక్కడ ఆయుధం అంటే తుపాకీతో కాల్చడం, కత్తితో పొడవడం, అగ్గి లేదా మండే స్వభావం ఉన్న పదార్థం, లేదా పేలుడు స్వభావం ఉన్న పదార్థం, లేదా ఏదైనా పదార్థంతో ఊపిరి ఆడకుండా చేయడం లేదా కుక్క మొదలగు జంతువులను ఉసిగొల్పి గాయపరచడంగా చెప్పవచ్చు.ఈ సెక్షన్ కింద నేరం రుజువైతే మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా రూ.20వేల జరిమానా లేదా రెండూ కలిపి విధించే వీలుందని భారత న్యాయ సంహిత చెబుతోంది.ఎదుటి వ్యక్తికి తీవ్రమైన గాయం అయినట్లుగా నేరం రుజువైతే, జీవిత ఖైదు లేదా కనిష్ఠంగా ఏడాది నుంచి గరిష్ఠంగా పదేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది" అని హైకోర్టు న్యాయవాది శ్రీ చల్లా అజయ్ కుమార్ తెలిపారు.అల్లు అర్జున్ ఉద్దేశ పూర్వక నేరానికి పాల్పడలేదు కాబట్టి ఈ కేసు నిలబడదని,హై కోర్టు లో క్వాష్ అయ్యే అవకాశాలున్నాయని అన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం..

– అభివృద్ధి పనులను శంకుస్థాపనలు చేసిన మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్... కాంగ్రెస్ నాయకులు..

**కరపత్రం శంకరపట్నం డిసెంబర్ 13**







గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని, టిపిసిసి సభ్యులు, శంకరపట్నం మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస గౌడ్ మాట్లాడారు కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, గ్రామంలో 3 ప్రభుత్వ పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి 11 లక్షల నిధులతో ప్రహరీ గోడ నిర్మాణం చేయుటకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నిధులు మంజూరు చేయించారని, పనులను వెంటనే ప్రారంభించుటకు భూమి పూజ శంకుస్థాపనలు నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని రుచికరంగా అందించాలని, ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణకు, నిధుల మంజూరు కృషి చేసిన మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ కు , గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేరేళ్ల సంతోష్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ తుమ్మ వెంకటపతి, సీనియర్ నాయకులు చీకట్ల కుమార్, రాయిని రమేష్, సంతోష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే సత్యనారాయణ....

**కరపత్రం శంకరపట్నం డిసెంబర్ 13**

మానకొండూర్ నియోజకవర్గం లోని, బెజ్జంకి మండలంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, సీఎం కప్పు పోటీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు మానకొండూరు నియోజకవర్గం లని దాచారం గ్రామంలో ఈజిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణం, కోసం భూమి పూజ కార్యక్రమాన్ని చేసి బెజ్జంకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, క్రీడాకారులకు ప్రశంస పత్రాలు బహుమతులు అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం డిసెంబర్ 14 2024

# సెన్సెక్స్ 1000 పాయింట్లు డౌన్..
# కారణాలు ఇవే

కరపత్రం డెస్క్ డిసెంబర్ 13



స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 300 పాయింట్లు కుదేలైంది. ఇంటర్నెట్ డెస్క్: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. లోహ, ఆటో, ఐటీ, బ్యాంకింగ రంగ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి తెచ్చాయి. దీంతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు అదే ట్రెండ్‌ను కొనసాగిస్తున్నాయి. ఒక దశలో సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 300 పాయింట్లు కుదేలైంది.సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్ మాత్రమే లాభాల్లో ట్రేడవుతోంది. టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎంఅండ్‌ఎం, ఎస్‌బీఐ షేర్లు భారీ నష్టాల్లో కదలాడుతున్నాయి. నిఫ్టీలో అన్నిరంగాల సూచీలు నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 డీలా పడ్డాయి. ఉదయం 11:15 గంటల సమయంలో సెన్సెక్స్ 822 పాయింట్లు కుంగి 80,467 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 257 పాయింట్లు కుంగి 24,291 వద్ద కదలాడుతోంది.జొమాటోకు రూ.803 కోట్ల జీఎస్‌టీ డిమాండ్ నోటీసు..కారణాలు ఇవే..విదేశీ సంస్థాగత మదుపర్లు క్రమంగా రెండోరోజు మార్కెట్లో నుంచి నిధుల్ని వెనక్కి తీసుకున్నారు. బుధవారం రూ.1,102 కోట్లు, గురువారం రూ.3,560 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. డాలర్ విలువ పెరగడంతో ఎఫ్‌ఐఐలకు అమ్మకాలు లాభదాయకంగా మారాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.అమెరికా ఎన్నికల తర్వాత డాలర్ విలువ క్రమంగా పుంజుకుంటోంది. ఇది ద్రవ్యోల్బణానికి దారితీయొచ్చనే ఆందోళనలు వినిపిస్తున్నాయి.రూపాయి విలువ క్షీణిస్తోంది. గురువారం ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకింది. ఇది కూడా సూచీల పతనానికి ఓ కారణంగా భావిస్తున్నారు. అమెరికా మార్కెట్లు నిన్న నష్టాల్లో ముగిశాయి. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు ప్రారంభం నుంచి నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఆస్ట్రేలియా ఏఎస్‌ఎక్స్ 0.41 శాతం, జపాన్ నిక్కీ 1 శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 1.28 శాతం, షాంఘై 1.84 శాతం చొప్పున పతనమయ్యాయి.బ్యాంకింగ్, మెటల్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ షేర్లలో లాభాల స్వీకరణకు మదుపర్లు ఆసక్తి చూపడంతో సూచీలు ఒత్తిడికి గురవుతున్నాయి.చైనా ఉద్దీపన ప్రణాళికలపై అనిశ్చితి కూడా సూచీల పతకానికి మరో కారణంగా భావిస్తున్నారు.

## వచ్చే వారమూ ఐపీఓల సందడి..
## 4 సబ్‌స్క్రిప్షన్లు, 11 లిస్టింగ్‌లు


కరపత్రం డెస్క్ డిసెంబర్ 13
దలాల్ స్ట్రీట్‌లో వచ్చే వారం కూడా ఐపీఓల సందడి కొనసాగనుంది. మెయిన్ బోర్డ్ నుంచి రెండు, ఎస్ఎంఈ కేటగిరీ నుంచి రెండు ఐపీఓల సబ్‌స్క్రిప్షన్లు మొదలు కానున్నాయి. అదే సమయంలో 11 కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కానున్నాయి.మమత మెషినరీమెయిన్ బోర్డ్ నుంచి రానున్న మమత మెషినరీ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 19న మొదలు కానుంది. ఐపీఓ ద్వారా రూ.179.39 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 73,82,340 షేర్లను జారీ చేయనున్నారు. ధరల శ్రేణి రూ.230- రూ.243గా కంపెనీ నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 23న ముగియనుంది. డిసెంబర్ 24న షేర్ల అలాట్‌మెంట్, 27న మార్కెట్లో లిస్టింగ్ ఉంటుంది.
ట్రాన్స్‌రైల్ లైటింగ్ పవర్ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ విభాగానికి చెందిన ట్రాన్స్‌రైల్ లైటింగ్ పబ్లిక్ ఇష్యూ రూ.892 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో ఐపీఓకు రానుంది. సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 19న ప్రారంభమై 23న ముగియనుంది. ఐపీఓలో భాగంగా రూ.400 కోట్ల విలువైన తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 1,01,60,000 షేర్లు జారీ చేయనుంది. ధరల శ్రేణి వివరాల్ని ప్రకటించాల్సి ఉంది.మహిళల కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా క్రెడిట్ కార్డు.. బ్రాండ్ వోచర్స్, ఓటీటీ ప్రయోజనాలు ఎస్ఎంఈ కేటగిరీలో..

## మైనస్ 1129 To ం 843: భారీ నష్టాల నుంచి లాభాల్లోకి సూచీలు



కరపత్రం డెస్క్ డిసెంబర్ 13
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఉదయం భారీ నష్టాల్లోకి జారుకున్న సూచీలు.. మళ్లీ అంతే బలంగా పుంజుకొన్నాయి. ఉదయం 1100 పాయింట్లకు పైగా నష్టాల్లోకి జారుకున్న సెన్సెక్స్.. చివరికి 840 పాయింట్లు లాభపడడం గమనార్హం. కనిష్ఠాల నుంచి దాదాపు 2 వేల పాయింట్లు పుంజుకొంది. నిఫ్టీ 24,750 ఎగువన ముగిసింది. ముఖ్యంగా ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి.సెన్సెక్స్ ఈ ఉదయం 81,212.45 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,289.96) నష్టాల్లో ప్రారంభమైంది. ఒకానొక దశలో 1,129 పాయింట్లు పతనమై 80,082.82 వద్ద కనిష్ఠాన్ని తాకింది. కొనుగోళ్ల మద్దతుతో మధ్యాహ్నం ట్రేడింగ్ సెషన్‌లో పుంజుకున్న సూచీ లాభాల బాట పట్టింది. ఇంట్రాడేలో 82,213.92 వద్ద గరిష్ఠాన్ని తాకింది. అలా చివరకు 843 పాయింట్ల లాభంతో 82,133.12 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఒకానొక దశలో 380 పాయింట్లు కుంగి 24,180.80 కనిష్ఠాన్ని తాకింది. చివరకు 219.60 వద్ద లాభంతో 24,768.30 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.79గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ తప్ప మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.94 డాలర్లు, బంగారం ఔన్సు 2,688 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి.

## జొమాటోకు రూ.803 కోట్ల జీఎస్‌టీ డిమాండ్ నోటీసు..




కరపత్రం డెస్క్ డిసెంబర్ 13
డెలివరీ ఛార్జీపై జీఎస్‌టీకి సంబంధించిన బకాయిలు చెల్లించాల్సి ఉందంటూ జొమాటోకు రూ.803 కోట్ల డిమాండ్ నోటీసు వచ్చింది. దిల్లీ: ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో కు మరోసారి జీఎస్‌టీ డిమాండ్ నోటీసులు అందాయి. వినియోగదారుల నుంచి వసూలు చేసిన డెలివరీ ఫీజుపై జీఎస్‌టీకి సంబంధించిన బకాయిలు చెల్లించాల్సి ఉందంటూ ఈ నోటీసులు వచ్చాయి. ఈ విషయాన్ని రెగ్యులేటరీ ఫైలింగ్ సందర్భంగా కంపెనీ వెల్లడించింది. మొత్తం రూ.803.4 కోట్ల జీఎస్‌టీ చెల్లించాలని ఆదేశాలు వచ్చినట్లు పేర్కొంది.“2019 అక్టోబరు 29 నుంచి 2022 మార్చి 31 మధ్య కాలంలో డెలివరీ ఛార్జీలపై జీఎస్‌టీ బకాయిలు రూ.401.70 కోట్లుగా పేర్కొంటూ మహారాష్ట్రలోని ఠాణె జీఎస్‌టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. దీనికి వడ్డీ, పెనాల్టీ కింద మరో రూ.401.70కోట్లు చెల్లించాలని ఆదేశించారు” అని కంపెనీ తమ ఫైలింగ్‌లో వెల్లడించింది. అయితే, దీనిపై తాము సంబంధిత అధికారుల ముందు అప్పీల్ చేయనున్నట్లు తెలిపింది. ఇది చాలా తీవ్రమైన కేసు అని.. దీనిపై తాము న్యాయనిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నామని కంపెనీ పేర్కొంది. కాగా.. జొమాటోకు గతంలోనూ ఈ తరహా జీఎస్‌టీ బకాయిల నోటీసులు అందాయి.ధరలు దిగొస్తున్నాయ్ జొమాటో లో కస్టమర్ ఫుడ్ ఆర్డర్ చేసినప్పుడు బిల్లులో మూడు అంశాలు ఉంటాయి. అందులో ఆహార పదార్థాల ధర

## భారత్‌కు MFN హెూదాపై స్విట్జర్లాండ్ వెనక్కి.. ఆ కంపెనీలపై ఎఫెక్ట్



కరపత్రం డెస్క్ డిసెంబర్ 13
యూరోపియన్ దేశమైన స్విట్జర్లాండ్ భారత్‌కు ఇచ్చిన అనుకూల దేశ హెూదాను వెనక్కి తీసుకుంది. నెస్లే విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆ దేశం నుంచి ఈ నిర్ణయం వెలువడింది. వచ్చే ఏడాది (2025) జనవరి 1 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. దీనివల్ల ఆ దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న భారత కంపెనీలపై అధిక పన్ను భారం పడనుంది. భారత్‌లోని స్విట్జర్లాండ్ కంపెనీలకూ ఇదే వర్తించనుంది.ద్వంద్వ పన్నులు నివారించేందుకు స్విస్ కాన్ఫడరేషన్, రిపబ్లిక్ ఆఫ్ ఇండియా మధ్య 1994లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా మోస్ట్ ఫేవర్డ్ నేషన్ హెూదాను ఇచ్చింది. అయితే, స్విట్జర్లాండ్‌కు చెందిన నెస్లేకు సంబంధించిన ఓ కేసు విషయంలో భారత సుప్రీంకోర్టు.. ఆదాయపు పన్ను చట్టంలో ద్వంద్వ పన్నుల అంశం ప్రస్తావన లేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎంఎఫ్ఎన్ హెూదాను ఉపసంహరించుకుంటున్నట్లు స్విట్జర్లాండ్ తెలిపింది.మహిళల కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా క్రెడిట్ కార్డు.. బ్రాండ్ వోచర్స్, ఓటీటీ ప్రయోజనాలు దీంతో స్విట్లర్లాండ్‌లో భారత కంపెనీలు ఆర్జించే డివిడెండ్‌పై 10 శాతం పన్ను పడనుంది. ఇదే నియమం స్విట్జర్లాండ్ కంపెనీలకూ వర్తించనుంది. అయితే, భారత్-ఐరోపా స్వేచ్ఛా వాణిజ్య సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదిరిన విషయం తెలిసిందే. రాబోయే 15 ఏళ్లలో మన దేశంలోకి రూ.8.3 లక్షల కోట్ల పెట్టుబడులకు హామీ లభించింది. ఈఎఫ్‌టీఏలో స్విట్జర్లాండ్, ఐస్‌లాండ్, లిక్టన్‌స్టైన్, నార్వే సభ్య దేశాలుగా ఉన్నాయి. స్విస్ తాజా నిర్ణయంతో ఈ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణుల అభిప్రాయపడుతున్నట్లు ‘ఇండియన్ ఎక్స్‌ప్రెస్’ పేర్కొంది.

## శక్తిమంతమైన మహిళ నిర్మలమ్మ.. వరుసగా ఆరోసారి ఫోర్బ్స్ జాబితాలో చోటు



ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి చోటు దక్కించుకున్నారు. ఈ జాబితాలో భారత్ నుంచి ఇంకెవరెవరు ఉన్నారంటే..?

ఇంటర్నెట్ డెస్క్: కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి అరుదైన గౌరవం దక్కించుకున్నారు. 2024 సంవత్సరానికి గానూ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితా ను ఫోర్బ్స్ తాజాగా ప్రకటించింది. ఇందులో వరుసగా ఆరోసారి నిర్మలమ్మకు చోటు లభించింది. భారత్ నుంచి మొత్తం ముగ్గురు మహిళలు ఈ జాబితాలో ఉండగా.. వారిలో ఆర్థిక మంత్రి అగ్రస్థానంలో ఉండటం విశేషం.
ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు. గతేడాది ఆమె 32వ స్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇక, భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా ఈ జాబితాలో 81వ స్థానం దక్కించుకున్నారు. గతేడాది ఈమె 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందర్ షా తాజా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. గతేడాది కూడా ఆమె శక్తిమంతమైన మహిళగా చోటు దక్కించుకున్నారు.
ధరలు దిగొస్తున్నాయ్
ఇక, ఈ జాబితాలో యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ దెర్ లెయెన్ మరోసారి అగ్ర స్థానం దక్కించుకున్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని రెండు, మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. బిల్‌గేట్స్ మాజీ భార్య మిలిందా ఫ్రెంచ్ గేట్స్ (8వ స్థానం), అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ మాజీ సతీమణి మెకంజీ స్కాట్ (9వ స్థానం), ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్ (23 వ స్థానం) వంటి వారు ఈ జాబితాలో ఉన్నారు.
భారత్‌లో తొలి, పూర్తిస్థాయి ఆర్థికమంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాకముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బీబీసీ వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు.
హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివ్‌నాడార్ కుమార్తె రోష్నీ నాడార్ మల్హోత్రా. జులై 2020లో హెచ్‌సీఎల్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి వ్యూహాత్మక నిర్ణయాలతో కంపెనీని అగ్ర పథంలో నడిపిస్తున్నారని ఫోర్బ్స్ తెలిపింది.
1978లో కిరణ్ మజుందర్ షా బయోకాన్‌ను నెలకొల్పారు. ఆ తర్వాత కాలంలో ఆమె భారత్‌లో అత్యంత సంపన్న మహిళల్లో ఒకరుగా ఎదిగారు. బయోకాన్‌కు మలేషియాలోని జొహెుర్‌లో ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ పరిశ్రమ ఉంది.